పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలోని విశాఖ-అరకు ప్రధాన రహదారి పక్కన కొత్తగా వెలుస్తున్న ఆక్రమణలను పంచాయతీ, రెవెన్యూ, పోలీసు అధికారులు పరిశీలించి తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రధాన రోడ్డు పక్కన చిన్నపాటి స్థలం కనిపిస్తే చాలు వెంటనే ఆక్రమించి రాత్రికి రాత్రే ఐరన్ స్తంభాలు, రేకులతో షెడ్లు వేసేస్తున్నారు. ఇంకొంతమంది ఇలా ఆక్రమించి వేసిన షెడ్లలో షాపులను ఏర్పాటు చేసి ఎంచక్కా అద్దెలకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆక్రమణల కారణంగా ప్రధాన రహదారిలో ట్రాఫిక్ జాంల సమస్య తలెత్తుతోంది. సిబ్బంది లేమి సమస్యను, ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తమతో కలిసి రాలేదన్న సాకును చూపి ఇక్కడ పని చేస్తున్న పోలీసు అధికారులు రోడ్డు పక్కన ఆక్రమణలను, ట్రాఫిక్ సమస్యలను పట్టించుకోకుండా వదిలేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పలు శాఖల అధికారులు సమన్వయంతో ప్రధాన రహదారుల వెంబడి ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టాలని, తొలగించిన షాపుల వారికి పాత బస్టాండ్ ఆవరణలో గల పంచాయతీ స్థలాన్ని కేటాయించి అద్దెల ద్వారా ఆదాయ వనరులను మేజరు పంచాయతీ సమకూర్చుకోవాలని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

దీక్ష మనిషికి ముక్తిమార్గం

ప్రముఖ ఆడిటర్ సోమయాజులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సత్యధర్మ ఆచరణ, సత్కర్మ నిష్ట, భగన్నామ సంకీర్తన, వేదపారాయణం, పెద్దల సేవా, మాతాపితరుల యందు అన్యోన్య ప్రేమ పాటించితే ఎలాంటి వ్యక్తిగా తయారు కాబడతారో 'దీక్ష' చేపట్టిన వ్యక్తి కూడా అదే విధంగా పరిపూర్ణుడు అవుతాడని ప్రముఖ ఆడిటర్ ఇ.ఆర్.సోమయాజులు అన్నారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో ఉత్తరాంధ్ర జిల్లాల భవానీ దీక్ష సేవా పీఠం ఆధ్వర్యంలో తెలుగు సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఆడిటర్ సోమయాజులు హాజరై క్యాలెం డరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవా పీఠం వ్యవస్థాపకులు పులపా మల్లేశ్వ రరావు మాట్లాడుతూ 'దీక్ష' అనేది నేటిది కాదని, త్రేతాయుగంలో శ్రీరాముడు, ద్వాపర యుగములో శ్రీకృష్ణుడు, పాండవులు, మునులు ఎందరో దీక్షలు చేపట్టి దుర్గా దేవి'ని పూజ చేసి అనేక విజయాలు పొందినట్లు మన పురాణాలు చెబుతున్నాయి అని అన్నారు. అందుకు ఉదాహరణగా కాళిదాసు 'కాళీ మాత' దీక్ష చేపట్టి 'మహాకవి కాళిదాసు'గా, వీర శివాజీ 'భవానీ మాత'ను కొలిచి కానుకగా 'వీరఖడ్గం' పొంది కదన రంగంలో అనేక విజయాలను సాధించారని మల్లేశ్వ రరావు అన్నారు. ప్రతి ఒక్కరూ దీక్ష చేపట్టుట వలన క్రమశిక్షణ అలవడి, ఆరోగ్యంగా ఉంటారని, మంచి ఆలోచనలు వచ్చి సద్భావన కలిగి ఉంటారని అన్నారు.

ఈ సందర్భంగా పట్టణంలో ప్రతిరోజూ అన్నదానం చేస్తున్న శ్రీ పంచముఖ ఆంజనేయ నిత్య అన్న ప్రసాద వితరణ ట్రస్టు కార్యదర్శి పెంటపాటి కామరాజును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.మురళీ, పాతూరి సత్యాన్నారాయణ, కె.అప్పలరాజు, మిరప బంగారు అప్పడు, ఎస్,దుర్గారావు, కె.అబద్ధం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శంకుస్థాపన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగరంలో శంకుస్థాపన వారోత్సవాల్లో భాగంగా గురువారం 28, 29, 30 డివిజన్లో వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శ్రీకారం చుట్టారు. సుమారు 42 లక్షల రూపాయలతో రహదారులు కాలువలు కల్వర్టులు వంటి మౌలిక సదు పాయాల కల్పనకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కృషి చేస్తు న్నారన్నారు. అందులో భాగంగానే శంకుస్థాపన వారోత్సవాలు పేరిట వారం రోజులపాటు అభి వృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతు న్నట్లు చెప్పారు. ఏప్రిల్ ఆరో తేదీ నుండి పూర్తయిన పనులకు వారం రోజుల పాటు ప్రారంభ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వార్డు పర్యటనలు, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతుల మేరకు అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి జరుగుతుందన్నారు. ఏ ప్రాంతంలో ఏ సమస్య ఉన్న ప్రజలు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి దృష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే అవి పరిష్కార దిశగా ఆయన కృషి చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేవతి దేవి, జోనల్ ఇన్చార్జి కోలగట్ల కృష్ణారావు, యువజన నాయకులు ఈశ్వర్ కౌశిక్, డివిజన్ కార్పొరేటర్లు జకీర్ హుస్సేన్, పతివాడ గణపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

దడ పుట్టిస్తున్న బైక్ ముఠా

విశాలాంధ్ర - భోగాపురం: జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలు మీద వచ్చి దొంగతనాలకు పాల్పడుతున్న బైక్ ముఠా ఆగడాలు రోజు రోజుకు పెచ్చుమీరుతున్నాయి. అక్కివరం జంక్షన్ వద్ద ఉన్న కందుల రఘుబాబు మామిడి తోటలో గురువారం మధ్యాహ్నం తోటకు కాపలా ఉన్న వ్యక్తిని కొట్టి బైక్ ముఠా దొంగలు నాలుగు కోడిపుంజులను దొంగిలించుకు పోయారు. ఇదే విషయమై కోడి పుంజులు యజమాని పుట్టుపు జగదీష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నెంబర్లు లేని రెండు పల్సర్ బైక్‌లపై నలుగురు వ్యక్తులు ముఠా చాలాకాలంగా జాతీయ రహదారిపై ఒంటరిగా వెళ్తున్న వ్యక్తులపై దాడి చేస్తూ వారి వద్ద నుండి సెల్‌ఫోన్లు, విలువైన వస్తువులు దోచుకుపోతున్నారని వెంబడించే లోపే బైకులపై చాలా వేగంగా వెళ్తూ తప్పించు కుంటున్నరని స్థానికులు అంటున్నారు. ఒంటరిగా వెళ్లాలంటే చాలా భయంగా ఉంటుందని పోలీసులు వీరిని పట్టుకుని శిక్షించాలని కోరుతున్నారు.

వైభవంగా రాములోరి కళ్యాణం

పట్టువస్త్రాలను సమర్పించిన మంత్రి బొత్స



విశాలాంధ్ర - నెల్లిమర్ల: రామతీర్థంలో సీతారాముల కల్యా ణోత్సవం వైభవంగా జరిగింది. రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులు స్వామి వారి కల్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. గోటితో వొలిచిన 28 కేజీల తలంబ్రాలను కల్యాణానికి వినియో గించారు. టీటీడి నుండి, సింహాచలం నుండి విచ్చేసిన వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణం వైభోగంగా జరిగింది. ప్రముఖ పండితులు మైలవరపు శ్రీనివాసరావు వ్యాఖ్యానం ఆద్యంతం సందే శాత్మకంగా నిలిచింది. ఈ కల్యాణోత్సవంలో మంత్రి బొత్స సత్య నారాయణ దంప తులు, వారి కుటుంబ సభ్యులు, నెలిమర్ల శాసన సభ్యులు బడ్డుకొండ అప్పల నాయుడు దంపతులు, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్, ఎం.ఎల్.సి డా.సురేష్ బాబు పాల్గొన్నారు. తొలుత జె.సి. మయూర్ అశోక్, ఆర్.డి.ఓ సూర్య కళ, దేవస్థానం ఈ.ఓ కిశోర్ తది తరులు పూర్ణ కుంభ స్వాగతం పలికి వేదం మంత్రాలతో మంత్రి, శాసన సభ్యులను, జిల్లా జడ్జి కల్యాణ చక్రవర్తిని దేవాలయంలో సీతారాముల దర్శనానికి తీసుకు వెళ్ళేరు. అనంతరం కల్యాణ వేదిక వద్ద జరిగిన వేడుకలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి బొత్స సత్యనారాయణ మీడియా తో మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ఈ ప్రభుత్వం పైనా, రాష్ట్ర ప్రజలందరి పైనా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండి, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పైడితల్లి దేవస్థానం ఈ.ఓ సుధారాణి, నెల్లిమర్ల మున్సిపల్ కమీషనర్, ఎం.పి.డి.ఓ, తహసీల్దార్, పలు ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

రామభద్రపురం: మండలంలోని ఆరికతోట, భూసాయి వలస, కోటసిర్లం,

పాత రేగ, మిర్తి వలస, రొంపల్లి, తారాపురం, కొట్టక్కి, తదితర గ్రామాలలో గురువారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీరాములవారికి కళ్యాణము వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా గ్రామస్తులు జరిపించారు. కళ్యాణ మహోత్సవానికి గ్రామంలో ఉన్న దంపతులు పాల్గొన్నారు. అలాగే అన్న సమరాధన కార్యక్రమం కూడా గ్రామాలలో జరిపించారు. అలాగే శ్రీరాములవారిని చక్రాల రథంలో పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చీపురుపల్లి: మండలంలోని జి.అగ్రహారంలో శ్రీరామ నవమి వేడుకలు

ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవంలో గ్రామ పురోహితులు క్రిష్ణబాబు పాల్గొన్ని భక్తులచే సీతారాముల కళ్యాణం జరిపించారు. కళ్యాణం అనంతరం స్వామి వారిని తిరువీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లడం జరిగింది. ఇందులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

బొబ్బిలి : శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బొబ్బిలి మండలం పక్కి గ్రామంలో గల రామాలయంలో స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన

అప్పలనాయుడు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో సీతారాములకు ప్రత్యేక పూజలు చేసి సీతారాముల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇంతటి పవిత్రమైన రోజున ప్రతి ఒక్కరి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లువిరియాలని, నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అభిలాషించారు. సీతారాముల కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు శంబంగి లక్ష్మీ, వేణుగోపాలనాయుడు ,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గవరపాలెం శ్రీరామ నవమి వేడుకల్లో అపశృతి

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఎస్.కోట మండలం గవరపాలెంలో కొత్తగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో గురువారం నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. వేడుకల్లో భాగంగా అన్న సమారాధన కోసం వండిన సాంబారు టబ్బుపై మూటపెట్టి పనుల్లో నిమగ్నమయ్యారు. ఇదే సమయంలో అక్కడ ఆడుకుంటున్న ఐదేళ్ల చిన్నారి పెంటకోట శశికుమార్ టబ్బు మూతపై కూర్చోవడంతో తిరగబడి సాంబారు చిన్నారిపై పడటంతో తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే ఎస్.కోటలో చిన్నారికి ప్రథమ చికిత్స చేసిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో విశాఖపట్నం కేజీహెచ్‌కు రిఫర్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మదరావు

విశాలాంధ్ర - కురుపాం: జిల్లాలో ఉన్న పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మదరావు, జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్ డిమాండ్ చేశారు. కురుపాం మండలం పెదగొత్తిలి పంచాయతీ పరిధిలోని కైరాడ గ్రామంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని, పోలవరం ఎత్తు తగ్గించకుండా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన కేంద్రం ఇవాల నిండా ముంచి ప్రాజెక్టును సక్రమంగా పూర్తి చేయకుండా రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు, పోలవరంపై కేంద్రం పదేపదే అన్యాయం చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నోరుమెద పకుండా చోద్యం చూస్తోందని అన్నారు. ప్రాజెక్టు ఎత్తును 135 అడుగులను తగ్గించి, అక్కడ 92 టీఎంసీలు నిల్వ ఉండడం వలన మన రాష్ట్రానికి ఏరకంగాను ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. దీనివల్ల ప్రత్యేకించి ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు ఘోరంగా దెబ్బతింటాయన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని ఈ నెల రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, పువ్వల ప్రసాద్, మోహనరావు, సింగన్న వెంకటరావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

నేటి బంద్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం: పాలకులు ఆదివాసీల మీద కక్షసాధింపు చర్యలు తీసుకోవడం జరుగు తుందని, దీనిలో భాగంగా బోయవాల్మీకులు, బెంతొఒరియలనులను ఎస్టీ జాబితాలోకి చేర్చుటకు అసెంబ్లీ తీర్మానం చేయడాన్ని ప్రతీ ఆదివాసీ తన ఆందోళనను తెలియజేస్తూ శుక్రవారం జరగనున్న రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్‌ను విజయవంతం చేయాలని అఖిల భారత ఉద్యోగుల సంఘం నాయకులు, ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంఘం నాయకులు లక్ష్మము, వెంకటేష్‌లు, ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు ఆరిక చంద్ర శేఖర్ కోరారు. బీసీ కులలైన బోయవాల్మీకి, బెంతు ఒరియా, ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు చేసిన తీర్మానం వెనక్కి తీసుకోవాలని, సత్యపాల్ కమిటీ, శామ్యూల్ ఆనంద్ కుమార్ కమిటీ, రాష్ట్ర ఎస్టీ కమిషన్ రిపోర్టులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మన్యం జిల్లా అదనపు ఎస్పీ దిలీప్, పార్వతీపురం డి. ఎస్పీలకు వినతి పత్రాన్ని కూడా అందజేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని కొమరాడ, కురుపాం, జిఎల్ పురం, జియ్యమ్మవలస,మక్కువ, పాచి పెంట, సాలూరు, సీతమ్మపేట మండలాల్లో బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించనుంది.

వరకట్న వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో వరకట్న వేధింపులు తాళలేక మహిళ చీమ మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. మక్కువ పోలీస్ స్టేషన్ హెచ్‌సీ శ్రీనివాసరావు వివరాలు తెలిపారు. మక్కువ మెయిన్ రోడ్ గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా నివాసం ఉంటున్న శ్రీకాకుళం కనకమహాలక్ష్మికి తొమ్మిది నెలల క్రితం శ్రీకాకుళం శ్రీనివాస రావుతో వివాహం అయినట్లు గత సంక్రాంతి పండగ నుండి తన భర్త శ్రీను ఎక్కువ కట్నం ఇవ్వలేదని శారీరకంగా మాన సికంగా వేధిస్తున్నట్లు తెలిపారు. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వేధించడం వలన 28వ తేదీ ఉదయం ఇంట్లో ఉన్న చీమల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్ప డిందని తెలిపారు. చికిత్స నిమిత్తం పార్వతీపురం హాస్ప టల్‌కు తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతున్నట్లు హెచ్‌సీ తెలిపారు. భర్త శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం

విశాలాంధ్ర-పాలకొండ: పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం నీలానగరం గ్రామానికి చెందిన అక్కివరపు రాంబాబు పెయింటర్‌గా పనిచేస్తూ ప్రమాదవశాత్తు గాయపడిన కారణంగా వైద్య ఖర్చులు నిమిత్తము ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన రూ.60లు చెక్కును ఎమ్మెల్సీ శ్రీ పాలవలస విక్రాంత్ బాబు నీలానగరం గ్రామంలో రాంబాబు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వావలపల్లి పురుషోత్తమరావు, నీలానగరం గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌కి రాంబాబు కుటుంబ సభ్యులు, నీలానగరం గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నియామకం రద్దు చేయాలి

విశాలాంధ్ర - బెలగాం: ఆర్ఆర్‌బి పురం గిరిజన సంక్షేమ ఆశ్రమ హైస్కూల్లో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా పని చేస్తున్న సిహెచ్.సాంబమూర్తిని కురుపాం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా నియమించడం నిబంధనలకు విరుద్ధమని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్ రావు తెలిపారు. నిబంధనల ప్రకారం ఎస్.జి.టి స్కేల్లో ఉన్న ఆశ్రమ స్కూల్ టీచర్లను నియమించాలి కానీ ఇతను స్కూల్ అసిస్టెంట్ క్యాడర్లో పని చేస్తున్నారని గతంలో ఈ నియామకాన్ని యూటీఎఫ్ అడ్డుకుందన్నారు. ఈ నియామకంలో భారీ అవినీతికి గిరిజన సంక్షేమ అధికారి పాల్పడ్డారని, పీఓని తప్పుదోవ పట్టించి ఉత్తర్వులు ఇచ్చారని అన్నారు. ఈ అక్రమ నియామకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

చిరుధాన్యాల ఉత్సవ విజేతలుగా జిల్లా పరిషత్ విద్యార్థులు

విశాలాంధ్ర - కురుపాం: చిరుధాన్యాలు ఉత్సవం సందర్భంగా డివిజన్ స్థాయిలో పాలకొండలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో కురుపాం జిల్లా పరిషత్ విద్యార్థులు విజేతగా నిలిచారు. కురుపాం పాఠశాల విద్యార్థులు స్వప్నిక, లక్ష్మి తృతీయ స్థానం పొందారు. వీరికి పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

జోగమ్మపేట కేజీబీవీ ప్రాజెక్టు రాష్ట్రస్థాయిలో ఎంపిక

విశాలాంధ్ర - సీతానగరం: రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ అధ్యక్షతన ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి వ్యవస్థాపకత మానసికాభివృద్ధి కార్యక్రమం (ఈఎండిపి) ఎక్స్‌పోలో జోగింపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంకు చెందిన హెర్బల్ సానిటరీ పాడ్స్ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన ప్రాజెక్ట్‌గా ఎన్నికైన సంగతి తెలిసిందే. ప్రాజెక్టు రూపకల్పన చేసి రాష్ట్ర స్థాయిలో పార్వతీపురం మన్యం జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిన గైడ్ టీచర్ పెదపోలు సరోజినిదేవికి, విద్యార్థినులు నవ్యశ్రీ, జ్యోత్స్న, ధనలక్ష్మిలను జిల్లా విద్యాశాఖాధికారి డాక్టరు ఎస్‌డీవీ రమణ, ఉపవిద్యాశాఖాధికారి పాటోజు బ్రహ్మాజీరావు, అసిస్టెంట్ డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు, అకడమిక్ మోనటరింగ్ అధికారి రాజేశ్వరి, జీసీడీఓ రోజారమణి, జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ చొక్కాపు శ్రీనివాస్, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా బాలకృష్ణారావు తదితరులు అభినందనలు తెలిపారు. గైడ్ టీచర్‌ను, విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి సూరిదేముడు, స్పెషల్ ఆఫీసర్ గొట్టాపు హరిత, అధ్యాపకులు, ఉపాధ్యాయ సిబ్బంది, పీఆర్‌టీయూ, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వోలేటి తవిటి నాయుడు, మరడాన శివున్నాయుడు, ఏపీటీఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు చుక్క శ్రీదేవి, మండలంలోని ఉన్నత పాఠశాలల హెచ్ ఎంలు, స్టాఫ్ అభినందించారు.

రైతు బజారు అభివృద్ధి చేయాలి

మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పాండే

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: రైతు బజారు అభివృద్ధి చేయాలని రాష్ట్ర మార్కెటింగు శాఖ కమిషనర్ రాహుల్ పాండే అన్నారు. పార్వతీపురంలో రైతు బజార్, వ్యవసాయ మార్కెట్ యార్డు, కొమరాడలో మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. రైతు బజారును ఇంకా అభివృద్ధి చేయాలని, అన్ని దుకాణాలు కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రైతు బజారులో వినియోగదారులు అధికంగా వచ్చే విధంగా చేయాలని తద్వారా రైతులకు ఆదాయం పెరుగుతుందని అన్నారు. కొమరాడలో రూ.40 లక్షలతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డ్రైయింగ్ ఫ్లాట్ ఫారం, 60 మెట్రిక్ టన్నుల వేయింగ్ బ్రిడ్జిని త్వరగా ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. పార్వతీపురం, సాలూరు, పాలకొండ, కురుపాం వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శులతో మాట్లాడుతూ గత ఏడాది నిర్దేశించిన రూ.7.27 కోట్ల లక్ష్యాలకు గాను రూ.12 కోట్లు సాధించడంపై అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.సుధాకర్, ఉప సంచాలకులు ఎస్. యర్రన్న, వ్యవసాయ మార్కెట్ యార్డు స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి బి.శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ శాఖ అధికారి ఎల్.అశోక్ కుమార్, విజయనగరం జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ శాఖ అధికారి శ్యామ్ కుమార్, కార్యదర్శి వి.సతీష్ కుమార్ పర్యవేక్షకులు సుధీర్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

కడుపునొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - బెలగాం: కడుపునొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన గురువారం సాయంత్రం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీతానగరం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన రౌతు సతీష్ కుమార్ డిగ్రీ చదివి వ్యవసాయం చేసుకొని ఉంటున్నాడు. వారం రోజుల నుండి గ్యాస్ట్రిక్ వలన విపరీతంగా కడుపునొప్పి రావడంతో మందులు కూడా వాడుతున్నా తగ్గక పోవడంతో కడుపునొప్పి తాళలేక చనిపోవాలని ఇంట్లో పొలానికి వాడగా మిగిలిన గడ్డి మందును తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన అతని తల్లి స్థానికుల సహాయంతో ఆటోలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

కమిషనర్‌గారూ.. మీరైనా మా రైతుల గోడు వినరూ..!

విశాలాంధ్ర-జామి: వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రాష్ట్ర కమీషనర్ రాహుల్ పాండే జిల్లాలో శుక్రవారం పసర్యటించనున్న నేపధ్యంలో తమ మండలానికి సంభందించిన ఏళ్ళతరబడి ఉన్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక రైతులు కమీషనర్‌ను కోరుతున్నారు. మండల కేంద్రంలోని రోజువారీ కూరగాయల

ఏళ్ళ తరబడి మారని మార్కెట్ తలరాత
కోల్డ్ స్టోరేజీ లేక గిట్టుబాటు ధర కరువు
ప్రతిపాదనల వద్దే ఆగిపోయిన రైతు బజారు

మార్కెట్ జిల్లాలోనే రెండవ అతిపెద్ద మార్కెట్‌గా పేరొందింది. ఇక్కడ మార్కెట్‌కు చుట్టపక్కల గ్రామాలనుంచే కాకుండా ఇతర జిల్లాలనుంచి పలువురు వ్యాపారులు సరుకులు ఎగుమతులు, దిగుమతులు జరుపుతారు. మార్కెట్‌కు తగిన స్థలంలేక ప్రధాన రహదారిపైనే రోజువారీ మార్కెట్ ప్రమాదకరంగా నిర్వహిస్తున్నారు. దీంతో రైతులు ఏక్షణాన ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

హామీలకే పరిమితమైన రైతుబజారు ఏర్పాటు..

మండల కేంద్రంలో రైతు బజారు ఏర్పాటు ఎంతో ఆవసరమని తెలిసినా అధికారులు, పాలకులు కేవలం హామీలకే పరిమితం చేసారు. గ్రామంలో వారపు సంత నిర్వహించే చోట రైతుబజారుకు తగిన స్థలం ఉంది. ప్రస్తుతం ఇక్కడ వినియోగం లేకపోవడంతో ఆక్రమణల పాలవుతోంది. జామిలో దాదాపు 15వేలకు పైగా జనాభా ఉంది. ఈక్రంలో రైతుబజారును ఏర్పాటు చేయాలని స్థానికులనుంచి, రైతులనుంచి డిమాండ్ ఉంది.

కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేయాలి..

జామి మండలంతోపాటు కొత్తవలస మండలంలో సైతం కూరగాయలు పంటలు, అలాగే మామిడి పంట ఎక్కువగా ఉంది. కొత్తవలస మార్కెట్ కమిటీ ఆదీనంలో ఉన్న ఈమండలాలకు సంభందించి ఒకకోల్డ్ స్టోరేజీని ఏర్పాటు చేయాలని స్థానిక వ్యాపారులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు. గతంలో కోల్డ్ స్టోరేజీపై పలువురు పాలకులు హామీలు ఇచ్చినా అనంతరం మరిచిపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర కమీషనర్ రాహుల్‌పాండే ఈవిషయంపై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

నియామకాలు పారదర్శకంగా జరపాలి

విశాలాంధ్ర - పార్వతీపురం: ఐటీడీఏ పరిధిలోని గురుకుల పాఠశాల, కళాశాలల్లో జరుగుతున్న ఉపాధ్యాయుల, అధ్యాపకుల నియామకాలను పారదర్శకంగా జరపాలని గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, పాలవలస భగవాన్లు కోరారు. గురువారం వారు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి విష్ణు చరణ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఏకలవ్య నియామకాలకు డెమో చేసిన నవోదయ, సైనిక పాఠశాల ఉపాధ్యాయులచే డెమో నిర్వహించాలని కోరారు. ఈ డెమో కూడా పీఓ సమక్షంలో జరగాలని విజ్ఞప్తి చేశారు. అనేక ఆరోపణలున్న ఇద్దరు గురుకుల ప్రిన్సిపాల్ లను నియామకం ప్రక్రియలో లేకుండా చూడాలని కోరారు. దీనికి పీఓ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

శ్రీక్షేత్రమ్‌లో సీతారాములకు పంచామృతాభిషేకాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రముఖ భారతీయ తత్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాములకు పంచా మృతా భిషేకాలు చేశారు. దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాసరమేష్ ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ సీతారాములకు స్నపనము, పంచామృతా భిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేసారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజమన్నే తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం ఎంఈఓ వైఖరి మార్చమని శ్రీరాముడు విగ్రహానికి వినతి

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం ఎంఈఓ పివి ప్రసాద్ పక్షపాత దోరణి, వివక్షత వైఖరిని మార్చమని శ్రీరాముని విగ్రహానికి యుటిఎఫ్ నాయకత్వం విన్నవించుకున్నారు. ఎంఈఓకి మంచి మనసును ఇవ్వాలని శ్రీరాముడిని వారు కోరారు. అధికారులు పట్టించుకోవడం లేదని అందుకని ఆదేవుడే రక్షించాలని యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. జగన్నాథం, వి. వసంతనాయుడు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మురళీమోహన్ రావు, జిల్లా కార్యదర్శులు ఎన్. శ్రీనివాసరావు, పి. వెంకటీనాయుడు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర - బొండపల్లి: మండలంలోని కొవ్వాడ పేట గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. ధీర ఫౌండేషన్ అధినేత డాక్టర్ సందీప్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరంలో 60 మంది నేత్ర రోగులను విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రికి చెందిన వైద్య సిబ్బంది పరీక్షించారు. వారిలో 30 మందిని నేత్ర శాస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు.

పోషణ పక్వాడ వేడుకలు

విశాలాంధ్ర - దత్తిరాజేరు: మండలంలో గల ఇంగిలాపల్లి గ్రామంలో పోషణ పక్వాడ వేడుకలు అంగన్వాడీ-1,2 కేంద్రాల్లో వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు రక్షణ, శక్తిని ఇచ్చే చిరుధాన్యాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ మార్కెటింగ్ కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర - విజయనగరం: విశాలాంధ్ర రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్, మార్క్ ఫెడ్ ఎం.డి. రాహుల్ పాండే శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నట్లు ఆ శాఖ సహాయ సంచాలకులు వైవి శ్యాంకుమార్ తెలిపారు. తన పర్యటనలో భాగంగా జిల్లాలో పలు మార్కెట్ యార్డులు, రైతుభరోసా కేంద్రాలు, రైతుబజార్‌లను కమిషనర్ సందర్శిస్తారని, జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యకలాపాలపై సమీక్షిస్తారని పేర్కొన్నారు. కమిషనర్ రాహుల్ పాండే తొలుత విజయనగరం మార్కెట్ యార్డును సందర్శించి అనంతరం అక్కడే జిల్లాలో మార్కెటింగ్ శాఖ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం ఆర్ అండ్ బి రైతుబజార్‌ను సందర్శిస్తారని, నెల్లిమర్ల మండలం గుషిణిలోని ఎం.పి.ఎఫ్.సి. గోడౌన్‌ను సందర్శిస్తారని పేర్కొన్నారు. భోగాపురంలోని వేబ్రిడ్జిని, పూసపాటిరేగ మండలం కొప్పెర్లలో రైతుభరోసా కేంద్రాన్ని సందర్శించి అనంతరం విశాఖ వెళతారని పేర్కొన్నారు.

సీతారాముల దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

వైసీపీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌చార్జి అవనాపు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: మనం ఎలా జీవించాలనేది మానవ అవతారం ఎత్తి ఆచరించి చూపించిన దైవమే శ్రీరామచంద్రుడని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌చార్జ్ అవనాపు విక్రమ్ ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన అన్నారు. శ్రీరామనవమి పర్వదినాన విజయనగరం తోటపాలెం రామాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవానికి భావన,విక్రమ్ దంపతులు హాజరయ్యారు. ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు వారికి సాధర స్వాగతం పలికారు. కళ్యాణ రామున్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు జరిపిన విక్రమ్ దంపతులకు అర్చక స్వాములు ఆశీర్వాదాలు అందించారు. కార్యక్రమంలో పతివాడ సత్యనారాయణ, ఆర్లి కృష్ణారావు,

తొమురోతు గురునాధరావు, కోరాడ అప్పలనరసయ్య, కంది సురేష్, గేదేల అప్పారావు, మారేష్ పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణోత్సవంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: శ్రీరామనవమి పర్వదినాన్ని పరిష్కరించుకొని నగరంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో డిప్యూటీ స్పీకర్ కొలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. 42వ డివిజన్ పాల్ నగర్ ప్రాంతంలో రెసిడెన్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శ్రీరాముల ఆశీస్సులను అందుకున్నారు. స్థానిక నాయకులు ప్రజలు ఆయనకు మేళ తాళాలు, మంత్రోచ్ఛరణల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. వరుడు రూపంలో శ్రీరామచంద్రుడు, వధువు రూపంలో సీతామహాలక్ష్మి అభిజిత్ లగ్నంలో కళ్యాణ వేడుక జరగగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొని ఉత్సవ మూర్తులకు పూజాదికాలు నిర్వహించి అనంతరం జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జోనల్ ఇన్చార్జి డాక్టర్ వి.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ శ్రీరామచంద్రమూర్తి లోకకళ్యాణార్థం ఉద్భవించిన మహానుభావుడని అన్నారు. రామ తత్వాన్ని, జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమస్త మానవాళి సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దాసరి సత్యవతి, అసోసియేషన్ అధ్యక్షులు కే ఏ నాయుడు, కార్యదర్శి పప్పు విశ్వనాథం, అప్పలనాయుడు, దేవుడు, మహేష్, వంతరం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ సంస్కృతికి అద్దంపట్టిన శ్రీరామనవమి

విశాలాంధ్ర - వేపాడ : అనుభవం వయసు కన్నా మంచి మనసు ముఖ్యం. ధనం కంటే మంచి గుణం ముఖ్యం. కులమతాల కన్నా అభిమతం మిన్న. ఇటువంటి సుగుణాలు గల వ్యక్తులు నేటి సమాజంలో అరుదుగానే కనిపిస్తారు. కానీ మండలంలోని పాటూరు గ్రామానికి చెందిన నంబూరి రవికుమార్ వ్యవహార శైలి గమనిస్తే రాజకీయాలు, పార్టీలు, కులమతాలకు అతీతుడైన అందరి వాడని పేర్కొన వచ్చు. వివరాల్లోకి వెళ్తే మండలంలో పాటూరు గ్రామం సమస్యాత్మకమైన గ్రామంగా గుర్తింపు ఉంది. ఈ గ్రామంలో రాజకీయాలు వర్గాలు కూడా ఎక్కువే. గ్రామంలో ఏ విషయంలోనూ ఏకాభిప్రాయం కుదరదు. అలాంటి పాటూరు గ్రామంలో పుట్టి పెరిగిన నంబూరి రవికుమార్ ఉన్నతమైన భావజాలంతో కనస్ట్రక్షన్ రంగం ఎంచుకొని విశాఖలో ఎన్ ఎన్ ఆర్ కనస్ట్రక్షన్ గ్రూపును ఏర్పాటు చేసి ఆర్థికంగా ఎదిగిన ఆయన గ్రామాన్ని సన్మార్గంలో నడిపించి అభివృద్ధి పథంలో నడిపించాలన్న దృక్పదంతో శ్రీరామనవమిని వేదికగా చేసుకున్నారు. ఈ మేరకు గ్రామంలో గల రెండు రామాలాయాలను పూలు మామిడి తోరణాలతో ముస్తాబు చేయించారు. అలాగే గ్రామమంతా కూడా ముస్తాబు చేసిఅందరిలో భక్తి భావం కలిగేలా తీర్చిదిద్ది రెండు రామాలయాల్లో కూడా వేదపండితుల మంత్రాలతో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాలను వైభవంగా జరిపించారు. గ్రామంలో ఎక్కడ ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా చూసేందుకు 120మంది యువకులకు శ్రీసీతారాములవారి టీ షర్టులను వాకిటాకీలను సమ

కూర్చారు. అలాగే భోజనాల నిర్వహణకు ప్లాస్టిక్ ప్లేట్లను నిషేధించి అరటి ఆకులను సమకూర్చి సహపంక్తి భోజనాలు వడ్డించి సెహబాస్ అనిపించారు. ఖర్చుకు వెనుకాడకుండా స్థానిక వినాయకుడి గుడికి రంగులు వేయించి మైక్ సెట్ ను సమకూర్చారు. అలాగే గ్రామంలోని రెండు రామాలయాలకు కూడా అన్ని హంగులు సమకూర్చడానికి కృతనిచ్చయంతో ఉండగా గ్రామమంతా ఒకటే మనుషులంతా ఒకటే అన్న మంచి భావంతో ముందడుగు వేస్తున్న నంబూరి రవికుమార్ తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

బీజేపీలో చేరిన వైసీపీ 21వ వార్డు కౌన్సిల్ సభ్యులు రామారావు నాయుడు

విశాలాంధ్ర - బొబ్బిలి: వైయస్సార్సీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలు అందిస్తూ, సీనియర్ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న బొబ్బిలి మున్సిపాలిటీ 21వ వార్డు కౌన్సిలర్ మరిశర్ల రామారావు నాయుడు, గత కొద్దికాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. రియల్ ఎస్టేట్స్ వ్యాపారం ద్వారా, సాహితీ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న రామారావు నాయుడు ఒకప్పుడు బొబ్బిలిలో ఒక వెలుగు వెలిగారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ, అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి, మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. సాహితీ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. సోదరుడు మరిశర్ల కృష్ణమూర్తి నాయుడుతో కలసి మొక్కలు పెంపకం, చెరువుల సంరక్షణపై అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేసి, ప్రజలను చైతన్యం చేసే విధంగా విజయవంతం అయ్యారు. ఒకప్పుడు ఎవరికి సహాయం కావాలన్నా ముందు గుర్తొచ్చే పేరు, బొబ్బిలిలో రామారావు నాయుడు అనే విధంగా గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, తాను ఆశించిన స్థాయిలో వైసీపీ అధిష్టానం తన సేవలను గుర్తించలేదు అనే ఒక ఆలోచనతో గత కొద్ది సంవత్స రాలుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈలోగా బిజెపి అధిష్టానం రామారావు నాయుడికి టచ్ లోకి రావడంతో, వారితో గత కొద్దికాలంగా సంప్రదింపులు జరుపుతూ ఉన్నారు..బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోమ వీర్రాజు మరియు ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్స్ తాజా మాజీ ఎమ్మెల్సీ మాధవ్ తదితరులు, రామారావు నాయుడు ఇంటికి వచ్చి వ్యక్తిగతంగా పార్టీలోకి ఆహ్వానం తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతూ ఉండడంతో, ఇక ఏదో ఒక నిర్ణయం తీసుకోక తప్పదు అని ఆలోచనతో రామారావునాయుడు త్వరలో భారతీయ జనతా పార్టీలో చేరడానికి ముహూర్తాన్ని సిద్ధం చేసుకుంటున్నట్లు సూచాయిగా తెలిసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ గనుక, ఒకవేళ రాష్ట్రంలో అధికారం లేకపోయినా తనకు మనుగడ ఉంటుందని ఆలోచనతో రామారావునాయుడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చరిష్మా ఇటు దేశంలోనూ, అటు ప్రపంచంలోను తారాస్థాయికి చేరుకోవడంతో, ఆయన నాయకత్వంలో పనిచేయడానికి రామారావు నాయుడు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.. చిన్న చిన్న అవాంత్రాలు మినహా ఆయన బిజెపిలో చేరిపోవడం ఖాయం అనే మాట వినిపిస్తోంది. కులపరంగా, వ్యక్తిగతంగా ఆయనకు కొంతమంది అభిమానులు ఉండడంతో, వారందరితో సంప్రదింపులు జరిపి త్వరలో నిర్ణయాన్ని తెలియజేసి అవకాశాలు కనిపిస్తున్నాయి..ఏది ఏమైనా బొబ్బిలిలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు త్రిముఖ పోటీ అనివార్యం. మరిశర్ల రామారావు నాయుడు వివరణ తాను కొద్దిగా కాలంగా వైసీపీకి దూరంగా ఉంటూ, బిజెపి అధిష్టానంతో టచ్‌లో ఉండడం నిజమేనని అన్నారు. వైసీపీలో తనకు సరైన గుర్తింపు లేకపోవడంతో బిజెపిలో చేరినట్టు విలేకరులకు తెలిపారు.

సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలి

విశాలాంధ్ర - వేపాడ: శ్రీరామనవమిని పురస్కరించుకొని ప్రజలందరికి శ్రీ సీతారాముల ఆశీస్సులు అందాలని ప్రార్థిస్తున్నానని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు అన్నారు. గురువారం మండలంలోని సోంపురంలో శ్రీ సీతారాములు వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కడుబండి అన్న సమా రాధనలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ, టీవీ రమణ, వైసీపీ మండల యువజన విభాగం అధ్యక్షులు ఉగ్గిన శ్రీనివాసరావు తదితరులుతో స్వామివారి అన్నప్రసాదాలను స్వీకరించారు.

ఓం మందిరంలో శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పట్టణంలో సాయినాథ్ కాలనీ వద్ద ఉన్న ఓం మందిరంలో శ్రీరామనవమి వేడుకలు కన్వీనర్ జి.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్ రథో, పూర్వపు అధ్యక్షులు దామోదర రామ్మోహన్రావు, ఆంజనేయులు హాజరై మాట్లాడారు. ధర్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిర్వచనం శ్రీరామచంద్రుడని అన్నారు. దీనిలో భాగంగా భక్తులందరికీ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ కె.కోటేశ్వరరావు, పైడి శ్రీనివాసరావు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - బెలగాం: మతిస్థిమితం లేక వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మండలం సంగంవలస గ్రామానికి చెందిన తూముల అప్పలస్వామి వ్యవసాయ కూలి మతిస్థిమితం లేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే 108 వాహనం ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

శ్రీరాముని ఆలయానికి విరాళం

విశాలాంధ్ర - గజపతినగరం: గజపతినగరం మండలం పురిటీ పెంట గ్రామపంచాయతీ మామిడి బండ కాలనీకి చెందిన గజ్జల రాము దంపతులు కాలనీలో గల శ్రీరాముల వారి గుడికి శ్రీరామ నవమి సందర్భంగా 25 వేల రూపాయలు అందించారు. గుడికి రంగులు గచ్చులు చేసి పూజా విధానమును గురువారం కొనసాగించారు. అనంతరం భక్తులకు పులిహోర ప్రసాదం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

కోదండ రామునికి ఎమ్మెల్సీ పట్టువస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట: శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఎస్.కోట మండల కేంద్రం బ్రాహ్మణ వీధిలో గల శ్రీ కోదండ రామాలయానికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సుధారాజు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి కోదండ రామునికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ దంపతులకు పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.టి.సి-4 వాకాడ సింహాచలం, రమణ దంపతులు, వార్డు సభ్యులు అదారి సూరిబాబు, మజ్జి శేఖర్ దంపతులు, నాయకులు సన్యాసిరావు, నానాజీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్, ట్రాక్టర్ ఢీ

విశాలాంధ్ర - బెలగాం: మోటార్ సైకిల్‌ను ట్రాక్టర్ ఢీకొనడంతో ఇద్దరికి గాయాలైన సంఘటన గురువారం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మక్కువ మండలం మార్కొండపుట్టి గ్రామానికి చెందిన తూముల అప్పలస్వామి వ్యవసాయ కూలి పని చేస్తూ ఉంటాడు. గురువారం ఉదయం మోటార్ సైకిల్ పై తన వదిన లక్ష్మితో కలసి పార్వతీపురం సొంతపనిపై బయలుదేరి వస్తూ ఉండగా వెంకంపేట గోలీల వద్దకు చేరుకొనేసరికి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు 108 వాహనంలో ఇద్దరినీ పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

పీవీఎన్ మాధవ్ సమక్షంలో బీజేపీలోకి చేరికలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: బొబ్బిలి మున్సిపాలిటీ 21వ వార్డు కౌన్సిలర్ ఎం.రామారావు వైసిపి ప్రభుత్వ విధానాలు నచ్చక పార్టీకి, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీఎన్ మాధవ్ సమక్షంలో బిజెపిలోకి చేరారు ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో తాను ప్రజలకు న్యాయం చేయలేకపోయానని, అందుకే దేశం కోసం ధర్మం కోసం పాటుపడే విలువలు కలిగిన బిజెపిలోకి చేరానన్నారు. పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ రామారావు బీజేపీలోకి రావడం శుభపరిణామమని రానున్న కాలంలో భారతీయ జనతా పార్టీలోకి వచ్చేందుకు మరెన్నో మంది సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి కేవలం బిజెపితో మాత్రమే సాధ్యమన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని ,గద్దె బాబురావు, స్వచ్ఛభారత్ కో కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు, పెద్దింటి మనోజ్ బిజెపి నేతలు పాల్గొన్నారు.

రెండు జిల్లాల్లో కీలకంగా వ్యవహరించనున్న మరిశర్ల

రెండు జిల్లాల్లో సామాజిక సేవపై ప్రత్యేక శ్రద్ధ సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామారావు నాయుడు సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - సీతానగరం/పార్వతీపురం: ఇటు పార్వతీపురం మన్యం జిల్లాలోని, అటు విజయనగరం జిల్లాలో సాహితీ ఫౌండేషన్ ఏర్పాటు చేసి పదిమందికి సేవలు అందించే రామరావునాయుడు మండలంలోని జోగమ్మపేట గ్రామంలోను, బొబ్బిలి మండలంలోని సాహితీ నగర్లో సాహితీరిసార్ట్ , సాహితీ అగ్రోఫామ్, సాహితీ కన్స్ట్రక్షన్,సాహితీ ఫౌండేషన్ తదితరసంస్థలను ఏర్పాటు చేసి రెండుజిల్లాల్లో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిత్యం పదిమందికి సేవలు అందిస్తున్న మరిశర్ల రామారావు గురువారం ఒక్కసారిగా తన కౌన్సిలర్ పదవికీ, వైఎస్సార్సీపీ పార్టీకీ రాజీనామా చేయడం అందరినీ ఆశ్చర్య పరిచింది. దీంతోపాటు గురువారం విజయనగరం జిల్లా కేంద్రంలో బీజేపీనేత, మాజీ ఎమ్మెల్సీ మాధవన్ సమక్షంలో,విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షురాలు డాక్టరు రెడ్డి పావని సమక్షంలో బీజేపీలో చేరినట్లు కూడా తెలిసింది. గత కొద్దికాలంగా వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్న రామారావు వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భావం నుండి సేవలందిస్తూ, కరోనా కష్ట కాలంలో చేసిన సేవలు గుర్తించి 21వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన సంగతి తెలిసిందే.గెలిచాక సరైన గుర్తింపు లేదని ఆవేదనను వ్యక్తం చేస్తున్న పార్టీ నేతలు సరైన విధంగా స్పందించక పోవడంతో ఆయనను బిజెపి అధిష్టాన నేతలు గత కొద్ది కాలంగా సంప్రదింపులు జరపడంతో కేంద్ర, రాష్ట్ర నాయకుల సమ్మతి మేరకు జాయిన్ అయ్యానని, కొద్దిరోజుల్లో పెద్దఎత్తున సమావేశం ఏర్పాటుచేసి కేంద్ర, రాష్ట్ర నాయకులతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల నాయకుల మధ్య బొబ్బిలిలో బిజెపి తీర్థం తీసుకుంటానని ఆయన అన్నారు.

సేవా కార్యక్రమాలలో:

రామారావునాయుడు బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలోని సాహితీ నగర్, సీతానగరం మండలంలోని జోగమ్మపేట, బొబ్బిలి మండలంలోని కలవరాయిలలోను ఒడిశాలోను తదితర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్స్ వ్యాపారం చేస్తూ సాహితీ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు.దీని ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న రామారావునాయుడు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరిచే అనునిత్యం ప్రశంసలు అందుకున్నారు.

కరోనా సమయంలో సాహితీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం:

కరోనా కష్ట కాలంలో సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామారావునాయుడు చేసిన సేవలు అభినందనీయం. అన్ని వర్గాల వారికి ఆయన అన్నదానం, వస్త్ర దానం, బియ్యం, పప్పులు, కూరగాయలు, ఉప్పులు, నిత్యావసర సరుకుల పంపిణీ చేసి రెండేళ్లు ఆదుకున్న తీరు మరువలేనిదని చెప్పవచ్చును. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసిన రామారావు నాయుడు కరోనా సమయంలో ప్రజలను ఆదుకున్న తీరు మరువలేనిదని బొబ్బిలి పరిసర ప్రాంతాల ప్రజలు చెప్పుకోవడం గమనార్హం.

తండ్రే తనకు ఆదర్శం:

తాను కష్టపడి సంపాదించిన సంపాదనలో పేదలకు సహాయం అందించడంలో ఉన్న తృప్తి ఎనలేనిదని, ఇటువంటి సేవా కార్యక్రమాలు

చేయాలన్న దానిలో తనకు తన తండ్రి మరిశర్ల అప్పలనాయుడు ఆదర్శమని రామరావునాయుడు తెలిపారు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను బొబ్బిలి,సీతానగరం, బలిజిపేట, రామభద్రపురం మండలాల్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. తనతోపాటు తనతమ్ముడు మరిశర్ల కృష్ణ మూర్తినాయుడు, బావమరిది నల్లా నాగ భూషణరావులు కూడా సేవా కార్యక్రమాలలోతనకు చేయూతనిచ్చి, ముందంజలో ఉంటారని తెలిపారు. తన సేవాకార్యక్రమాలలో ప్రత్యక్షంగా లేనప్పటికీ, పరోక్షంగా తనభార్య, కుమార్తెలు (యశోద- సాహితీలు) అందిస్తున్న సహకారంకూడా మరువలేనిదన్నారు.

బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసి అందించిన సేవలు మరువలేనివి:

గతంలో తాను ఏర్పాటుచేసి, నిర్వహించిన లైవ్ బ్లడ్ బ్యాంకు ద్వారా

ఎంతో మందికి రక్తదానం చేయడంవల్ల తనకు కలిగిన సంతోషం మరువలేనిదని, యనలేనిదని తెలిపారు. కష్టకాలంలో ఉన్నవారికి, ప్రమాదాల్లో ఉన్నవారికి, ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు చేసుకునే వారికి, రక్తం అవసరమయినవారికి, ఓ రక్తం కావాల్సిన వారికి తక్షణమే రక్తదానం చేసి ఆదుకున్నతీరు అందరిచే ప్రశంసలు పొందిన సందర్భాలు అనేకమన్నారు. అనేకమంది యువత ముందుకు వచ్చి రక్తాని దానం చేసి ప్రాణాలని ఆదుకున్న తీరు అద్భుతమన్నారు. రక్తదానం, వస్త్ర దానం చేసినతాను విద్యాదానం కోసం ఎంతోమంది పేద పిల్లలు చదువు కోవడానికి చేసినసహాయం చేయడమే కాక పలువురు పేదవిద్యార్థులకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటుచేసి వారికి చేయూత నివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలన్నీ తన జీవితంలో మరువలేని సంఘటనలని చెప్పారు.

జోగమ్మపేటలో రిసార్టు ఏర్పాటు ద్వారా:

బొబ్బిలి పార్వతీపురం మధ్యలో సీతానగరం మండలంలోని జోగమ్మపేట వద్ద గత రెండేళ్ళ క్రితం ఏర్పాటుచేసిన రిశార్టు ద్వారా ఎంతో మంది మానసిక ప్రశాంతత,ఉల్లాసం, ఉత్సాహంను కలుగ జేయడం తనకు ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు. రెండు జిల్లాల్లో ఇదొక అద్భుతమైన ప్రదేశంగా గుర్తించబడి అందరూ సెలవు దినాల్లో పెద్ద ఎత్తున తరలవచ్చి కుటుంబాలతో రోజంతా గడుపుతున్న తీరు మరువలేనిదన్నారు. రెండు జిల్లాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని రామారావునాయుడు విశాలాంధ్రకు చెప్పారు.

నేడు చిరు ధాన్యాల మహోత్సవం

విశాలాంధ్ర - పార్వతీపురం: చిరు ధాన్యాల మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ రాబర్ట్ పాల్, ఏపీ సిఎస్ఎఫ్ డిపిఎం షణ్ముఖరాజులు తెలిపారు. పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో చిరుధాన్యాల మహోత్సవంను నిర్వహిస్తున్నామని చెప్పారు. చిరు ధాన్యాల మహోత్సవంలో చిరుధాన్యాలు, విత్తనాలు, చిరు ధాన్యాలతో తయారు చేసిన బిస్కెట్లు, వివిధరకాల సాంప్రదాయ ఆహార పదార్థాలను ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని తెలిపారు. చిరు ధాన్యాల మహోత్సవం ఉదయం 11 గంటలకు ప్రారంభమ వుతుందని చెప్పారు. అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంలో భాగంగా దీనిని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టరు నిషాంత్ కుమార్, ఐటీడీఏ పీఓ విష్ణు చరణ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ఆరునెలలు పాటు శిక్షణకు వెళ్లనున్న ముగ్గురు ఎంపీడీఓలు

పార్వతీపురం,సీతానగరం, పాచిపెంటలకు కొత్త ఎంపీడీఓల నియామకం

విశాలాంధ్ర - పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాకు 2018 ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపిక కాబడి కడప జిల్లా నుండి విచ్చేసిన ముగ్గురు మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు రేపటినుంచి ఆరునెలలు పాటు ఫౌండేషన్ కోర్సు శిక్షణకు వెళ్ళాలని ఆదేశిస్తూ విజయనగరం జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం. అశోక్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాలు మేరకు ఈ ఉత్తర్వులు జారీచేసినట్లు తెలియజేస్తూ శుక్రవారం రెండోపూట ముగ్గురు ఎంపిడిఓలు రిలీవ్ కావాలని ఆదేశించారు.పార్వతీపురం ఎంపిడిఓ షేక్ మహమ్మద్ అఖీబ్ జావేద్,సీతానగరం ఎంపిడిఓ బియాన కృష్ణ మహేష్ రెడ్డి, పాచిపెంట ఎంపిడిఓ పున్న లక్ష్మికాంత్ లు శిక్షణకు వెళ్లనున్న నేపథ్యంలో వారి స్థానాల్లో ముగ్గురు ఎంపిడిఓలకు కొత్తగా భాధ్యతలు అప్పగిస్తూ ఇదే ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.పార్వతీపురం ఎంపిడిఓగా జిల్లాపరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంపిడిఓ కె. విజయలక్ష్మిని, సీతానగరం ఎంపిడిఓగా ఇదేకార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న ఎం.ఎల్ ఎన్ ప్రసాద్ ను, పాచిపెంట ఎంపిడిఓగా ఇదేకార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న జె. ఉమామహేశ్వరరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలాఉండగా పార్వతీపురం మన్యం జిల్లానుండి ఆరునెలలు పాటు శిక్షణకు వెళ్లనున్న సర్వీస్ కమిషన్ ద్వారా విచ్చేసిన ముగ్గురు ఎంపిడిఓలకు ఏప్రిల్ నెలలో బాపట్ల శిక్షణకేంద్రంలోను, మేనెలలో సామర్లకోట శిక్షణకేంద్రంలోను, జూన్ నెలలో జిల్లాలో ఫీల్డ్ శిక్షణ, జూలై నెలలో శ్రీకాళహస్తి శిక్షణకేంద్రంలోను, ఆగస్టు నెలలో జిల్లా కేంద్రంలో శిక్షణ, సెప్టెంబర్ నెలలో సామర్లకోట శిక్షణ కేంద్రంలో శిక్షణ ఉంటుందని ఈ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - వేపాడ: మండలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి గ్రామంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి పులకరించారు. వేద పండితుల పౌరోహిత్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది. అలాగే మండలంలోని వావిలపాడు, వేపాడ, నీలకంఠ రాజపురం, బానాది, అరిగిపాలెం, సోంపురం, జాకేరు, చామలాపల్లి, జగ్గయ్యపేట, గ్రామాల్లో సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా సోంపురం, జగ్గయ్యపేట, చామలాపల్లి,ఎస్. కే.ఆర్.పురం గ్రామాల్లో భారీ అన్న సంతర్పణలు ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాలను స్వీకరించి ఆయన కృపకు పాత్రులయ్యారు. సోంపురంలో సర్పంచ్ మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ, వైసిపి మండల యువజన విభాగం అధ్యక్షుడు ఉగ్గిన శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గేదెల సత్యారావు, గొర్రెపోటు రమణ(మాస్టర్), తొండ వరపు మల్లేష్,కోటం శెట్టి గణపతి, దాసరి గురయ్య, అరిగి పాలెంలో సర్పంచ్ దుల్ల లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు తొండవరపు వెంకటరమణ, దుల్ల సన్యాసిరావు,మిగతా గ్రామ పెద్దలు,చామలాపల్లిలో సర్పంచ్ కోలా సతీష్, జాకేరులో సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు, మాజీ ఉపసర్పంచ్ బుద్ధ అప్పలనాయుడు, బుద్ధ కృష్ణ, సూరిబాబు,నరసింహమూర్తి, నీలకంఠరాజుపురంలో డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చిన రాము నాయుడు, మాజీ ఎంపిటిసి వేచలపు జగ్గు బాబు,చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామనాయుడు, బానాదిలో యూత్ సభ్యులు, సర్పంచ్ కర్రి యశోద,బల్లంకిలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకట్రావు తులసి దంపతులు వావిలపాడులో వారధి ఈశ్వర రావు ఏర్నమ్మ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు: మండలంలో గల పెదమానాపురం గ్రామంలో జెడ్పిటిసి రౌతు రాజేశ్వరి అదే విధంగా టి బూర్జివలస గ్రామంలో మాజీ జెడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు ఆధ్వర్యంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో సీతరాముల కల్యాణాన్ని వీక్షించారు. కొన్ని గ్రామాల్లో పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించారు.

జామి: మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామనవిమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన జామిలోని రంభవీది, తాతయ్యగారి వీధి, కొత్తలివారి రామకోవెల, చుక్కవీది రామాలయం, పాతమాలపల్లిలోని రామాలయం వద్ద సీతారాముల కళ్యాణాలను నిర్వహించారు. అనంతరం మద్యాహ్నం భారీ ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమాలను నిర్వహించారు. జెడి వలసలో జరిగిన శ్రీరామనవమి వేడుకలకు జెడ్పిటిసి గొర్లె సరయు, మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్‌లు హాజరయ్యారు. జామిలో గ్రామ వైసీపీ నేత అల్లు పద్మ, ఎస్‌కోట బార్ అసోషియేషన్ అధ్యక్షులు అల్లుసత్యాజీ దంపతులు పూజలో పాల్గొన్నారు. గ్రామాలలో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జామి పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

శృంగవరపుకోట : మండల పరిధి గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సుధారాజు దంపతులు ఎస్.కోట మండలం కిల్తంపాలెం గ్రామ పంచాయితీ బర్తాపురంలోని శ్రీకోదండ రామాలయం, శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలోను, ముషిడిపల్లి, చినఖండేపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో ఎమ్మెల్సీ రఘురాజు కుటుంబ సమేతముగా శ్రీసీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సంది సోమేశ్వరరావు, స్థానిక సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, ఉప సర్పంచ్ కంద్రేగుల రాము, నాయకులు సుంకరి బుల్లి, అప్పలరాజు, జగన్, తాతారావు, దుర్గనాయుడు, రాంబాబు, రమణమూర్తి తదితర పెద్దలు పాల్గొన్నారు.

- సీతారాంపురంలో.. సీతారాంపురంలో గ్రామ సర్పంచ్ మిడతాన చిన్నంనాయుడు దంపతులు శ్రీరాములోరికి పట్టువస్త్రాలు సమర్పించారు. గ్రామంలోని కుటుంబాలన్నీ శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం విశేషం.

స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో

శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీరాములోరి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. ఈ కళ్యాణంలో ఆడపెళ్లి వారిగా పుణ్యగిరి ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ గార్లపాటి గార్లపాటి సత్యసాయి, మహిళా న్యాయవాది అనురాధ దంపతులు, మగపెళ్లి వారిగా అఖిల్ హైమశ్రీ దంపతులు పాల్గొని కళ్యాణం నిర్వహించారు. ముందుగా శ్రీ సీతారామలక్ష్మణ ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం వేణుగోపాల స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణాన్ని వేదపండితులు అగ్నిహోతుల రాజగోపాలాచార్యులు, ఆలయ పూజారిని దేవి కన్నుల పండుగగా జరిపించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో 1500 మందికి అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కళ్యాణంలో సహాయకులుగా అర్చకులు మనోజ్ శర్మ, రిత్వికులు అవినాష్ శర్మ పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో బ్రాహ్మణ సంఘ పెద్దలు ప్రకాష్, ముకుంద పాల్గొన్నారు.

గజపతినగరం: గజపతినగరంలోని బజార్ జంక్షన్ లో గల శ్రీనివాస సీతారామస్వామి గ్రూపు దేవాలయ ప్రాణంగంలో గురువారం అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కొల్లా సాంబమూర్తి దంపతులతో, ఆల్తి రమేష్ దంపతులు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయనగరం జిల్లా అధ్యక్షులు పూసర్ల మోహన్ దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణం కనులారా వీక్షించారు. అనంతరం రాముని పాదుకులను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. రాములవారి అక్షంతలు అందరికీ పంచి పెట్టారు. అనంతరం రామాలయం వద్ద అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

వంగర: శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో సీతారాము కల్యాణంను అతి వైభవంగా జరిపించారు. సీతారాముల కళ్యాణ ఉత్సవం ఈ చైత్రశుద్ధ నవమి నాడు ఘనంగా జరిగింపించుకున్నారు. గ్రామపురోహితులు గ్రామాల్లో కొత్తగా ఈ మద్యకొత్తగా పెండ్లి చేసుకొన్న నూతన దంపతులను కూర్చో బెట్టి సీతారాముల కల్యాణంను కడు రమ్యంగా జరిపించారు.

సీతానగరం: మండలములో వాడ వాడలా శ్రీరామనవమి పండుగ వేడుకలకు రామ మందిరాలు, ఆలయాలు ముస్తాబు కావడంతోపాటు సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీసీతారామ చంద్రస్వామి వారికీ పంచామృత స్నపన (అభిషేకం),స్వామి వారి శాంతికళ్యాణంలు ఘనంగా జరిపారు. మండలకేంద్రంలోని శ్రీలక్ష్మి నరసింహస్వామీ ఆలయంలో, శ్రీవేణు గోపాలస్వామి ఆలయంలో, హనుమాన్ కూడలివద్దగల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి అల్లుడివద్ద, బుడ్డిపేట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో, అప్పయ్యపేట, పెదబోగిలి, లక్ష్మిపురం, బూర్జ, గాదెలవలస, నిడగల్లు, పెదంకలం, కృష్ణరాయపురం, కోట సీతారాంపురం , గెడ్డలుప్పి, తదితర గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.భక్తులు యావనమంది పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములు స్వీకరించారు. పలు గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టారు . ఇదిలాఉండగా లచ్చయ్యపేట లక్ష్మీతిరుమల దేవాలయ ప్రాంగణములో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, పవన్లు ఆధ్వర్యాన కళ్యాణంను నిర్వహించారు.

పాలకొండ: పట్టణంలో గ్రామీణ ప్రాంతాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిధిలో 500 సంవత్సరాలు చరిత్ర కలిగిన శ్రీసీతారామస్వామివారి ఆలయంలో ముదునూరువారివీధి, కోదండరామస్వామి ఆలయం, నాగవంశపువీధిలో గల రామమందిరం, నక్కలపేట షిరిడీసాయి ఆలయం, పల్లంకి వీధి ఆంజనేయస్వామివారి ఆలయం, గ్రామీణ ప్రాంత పరిధిలో గల సింగన్నవలస, నీలానగరం తదితర గ్రామాల్లో రంగరంగా వైభవంగా శ్రీరాముని కళ్యాణ మహోత్సవాలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నిర్వహించారు. పలు చోట్ల నారాయణసేవ కార్యక్రమాన్ని కూడా వేలాది మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వి. కళావతి, ఎమ్మెల్సీ పి. విక్రాంత్, డీఎస్పీ కృష్ణారావు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్. జయకృష్ణ, టీడీపీ సినియర్ నాయకులు పి. కొండలరావు, వైసీపీ పట్టణ అధ్యక్షులు వి. మన్మధరావు, కౌన్సిలర్‌లు కె. వెంకటరమణ, కె. మోహనరావు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

కురుపాం: మేజర్ పంచాయతీ కురుపాం శివన్నపేట గ్రామంలో అభయాంజనేయ ఆలయంలో సీతారాముల కళ్యాణం జరిగింది. ఈ కళ్యాణంలో గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం కూడా జరిగింది ఈ కార్యక్రమం శివన్నపేట భక్త బృందం ఆధ్వర్యంలో జరిగింది .

విజయనగరం టౌన్: పట్టణంలోని పాల్ నగర్‌లో శ్రీరామనవమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పాల్ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో భాగంగా ఇక్కడి సామాజిక భవనం సీతారాముల పెళ్లికి వేదిక అయింది. పెళ్లి పందిరి, ఎత్తయిన మంటపం నిర్మించి, ఆది దంపతులైన సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగ నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, భక్తుల శ్రీరామ నామ సంకీర్తనల మధ్య సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. చలువ పందిళ్లు, వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ శ్రీరామచంద్రమూర్తి సీతమ్మ వారికి తాళి కట్టారు. ఈ వేడుక చూసిన భక్తులు తాము ధన్యులం అని భావించారు. అనంతరం వివాహ విందు ఏర్పాటు చేశారు. వందలాదిమంది భక్తులు హాజరై ఈ వేడుకలో పాలుపంచుకున్నారు.

కంటోన్మెంట్ గుడ్ షెడ్ ప్రాంతంలో

పట్టణంలో గల కంటోన్మెంట్ గుడ్ షెడ్ ప్రాంతంలో వేంచేసియున్న పురాతన సుబ్రహ్మణ్యస్వామి వారి దేవాలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆర్.శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి జి.శ్రీనివాస్ పర్యవేక్షణలో సీతారామ కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని కంటోన్మెంట్ అంబేద్కర్ కాలనీ, లాల్ బహదూర్ కాలనీ, పావని నగర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో మార్కండపుట్టి విద్యుత్ సబ్ స్టేషను పరిధిలో 11 కేవి మార్కండపుట్టి ఫీడర్‌పైన ఉన్న గ్రామాలకు చెట్టు కొమ్మల తొలగింపు (ట్రీ కటింగ్) వర్కు కారణంగా 31వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని బొబ్బిలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.హరి తెలిపారు. మార్కండపుట్టి, మర్రివానివలస, తెలగడవలస, బట్టివలస, కవిరివలస, కాకులవానివలస, శిబిల్లి, వీరదవలస, పెద్ద గైసిలా, నంద కత్తుల గైసిలా, గుడి గైసిలా, కేంద్రు గైసిలా గ్రామాల్లో వుండదన్నారు.

స్మార్ట్ యోజన వెల్ఫేర్ సంస్థతో సంబంధం లేదు

విశాలాంధ్ర - వేపాడ: రూరల్ గ్రామీణ అభివృద్ధి సంస్థకి స్మార్ట్ యోజన వెల్ఫేర్ సంస్థతో ఏ విధమైన సంబంధం లేదని ఆ సంస్థ చైర్మన్ మట్ట ప్రసాద్ వెల్లడించారు. రూరల్ గ్రామీణ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో రంగవరపు ఫోటో నియోజక వర్గం లోని గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ చైర్మన్ మట్టా ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా రాష్ట్రంలో సుమారుగా 9 జిల్లాల్లోనూ 1438 మంది వాలంటరీలను రిక్రూట్ చేసుకొని ప్రజలందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అందించాలనే ఉద్దేశంతో ఈ సంస్థను ఏర్పాటు చేశారని తెలియజేశారు. దీంట్లో భాగంగా విజయనగరం జిల్లా సమన్వయకర్త బాలాజీ మాట్లాడుతూ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్న పథకాల గురించి ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ కిసాన్ కార్డ్ (ఇ - అన్నదాత) అలాగే ఆయుష్మాన్ భారత్ మంత్రి జన ఆరోగ్య యోజన- డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ సంరక్షణ పథకం (ఆయుష్మాన్ భారత్ - పి ఎం జె ఏ వై). ఈ పథకాల ద్వారా లబ్ధిదారుల గృహాలు వద్దకు వెళ్లి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి వారికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా ప్రభుత్వాలు చేపట్టే అనేక రకాల ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సమావేశంలో సంస్థ చైర్మన్ మట్టా ప్రసాద్, వైస్ చైర్మన్ ఎన్.శ్రీనివాసరావు, సంస్థ సభ్యులు సుధీర్ కుమార్, కిరణ్ కుమార్, మాధురీ లత, గంగారత్నంలతో పాటు పలు జిల్లాల సమన్వయకర్తలు పాల్గొన్నారు.

ఎస్.కోట పుణ్యగిరి రోడ్డులో చోరీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణంలోని పుణ్యగిరి రోడ్డులో బర్మా కాలనీకి దిగే దారి ఎదురుగా సోంబాబు టిఫిన్ కొట్టు నడుపుతున్న విజయ్ ఇంట్లో బుధవారం రాత్రి దొంగతనం జరిగిన విషయం గురువారం ఆలస్యంగా వెలుగుచూసింది. చాకిరేవు సమీపంలో విజయ్ కొత్తగా కట్టుకున్న ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి టిఫిన్ కొట్టు వద్ద గల ఇంట్లో నిద్రించారు. ఉదయం కొత్త ఇంటికి వెళ్లగా తలుపులు తెరిచి ఉన్నట్లు గుర్తించారు. బీరువాలోని 3తులాల బంగారు వస్తువులు, కొద్దిగా వెండి, ఒక ఎల్ఈడీ టీవీని దొంగలు అపహరించుకుపోయారని విజయ్ పోలీసులకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన ఎస్.ఐ జె.తారకేశ్వరరావు చోరీ జరిగిన ఇంటిని క్లూస్ టీముతో పరిశీలించి ఆధారాలు సేకరించారు. కాగా కొత్తగా నిర్మించిన ఇంటికి చుట్టుపక్కల ఇళ్లు లేకుండా నిర్మానుష్యంగా ఉండటం, పక్క నుండి రైల్వే యార్డుకు వెళ్లే రోడ్డు ఉండటంతో ఈ చోరీ తెలిసిన వారి పనై ఉంటుందని స్థానికులు అనుమానిస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - శృంగవరపుకోట : బొడ్డవరలోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు బొడ్డవర, భవానీనగర్, గౌరీపురం, అడ్డతీగ, రాజీపేట, జిరాయితీ కుమరాం, మరుపల్లి, కాపు సోంపురం, పెదఖండేపల్లి, నవోదయ స్కూల్, అమ్మపాల్, తాటిపూడి లోని ఏపీ ఆర్జేసీ స్కూల్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఏఈ ఆర్.రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

వాహనాలు వేలంకు విశేష స్పందన

విశాలాంధ్ర - బొబ్బిలి: స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ నందు వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు గురువారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్పీ శైలజ రాణి ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోటార్ సైకిళ్లు, బహిరంగ వేలం పాట కు విశేష స్పందన లభించింది. 9 వాహనాలను ఔత్సహికులు సొంతం చేసుకున్నారు. దీని ద్వారా ప్రభుత్వానికి 89 లక్షల 20 వేల రూపాయలు ఆదాయం సమకూరిందని తెలిపారు.

మరిపివలసలో సీతారామ కళ్యాణం

విశాలాంధ్ర - సీతానగరం: మండలములోని మరిపివలస గ్రామంలో శ్రీరామనవమి పండుగ వేడుక రామ మందిరంవద్ద గురువారం ఘనంగా జరిగింది. సీతారాముల కళ్యాణంను భక్తి శ్రద్ధలతో, శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. శ్రీసీతారామ చంద్రస్వామి వారికీ పంచామృత స్నపన (అభిషేకం),స్వామి వారి శాంతికళ్యాణంలను అర్చకులు మైలారభట్ల ప్రసాదశర్మ ఘనంగా జరిపారు. అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం కోలాటం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికీ చెందిన కో ఆపరేటివ్ అధ్యక్షుడు మండల కృష్ణ కుమారి దంపతులు, మండల సూర్యనారాయణ దివ్య దంపతులు, డాక్టరు మండల గంగునాయుడు ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు జరగ్గా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.